## గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి

**దెందులూరు జూన్ 6 నవ భూమి :**గ్రామాల్లో ఉన్న గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్విని చేసుకుని అభివృద్ధి చెందాలని గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని పోతునూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు జక్కుల జాన్ బాబు, రైతు సంఘం నాయకులు గండి రాజా, తెలియోతె అధ్యక్షులు పెట్ల బాలు అన్నారు. శనివారం దెందులూరు మండలం, పోతునూరు గ్రామంలోని పోతునూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు జి రాంబాబు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవ ముగింపు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, గ్రామ పార్టీ కార్యదర్శి తోట సురేష్, గ్రామ యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ తదితరులు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించారని గ్రంథ పాలకుడు జి రాంబాబును టిడిపి నేతలు అభినందించారు. అనంతరం వేసవి శిక్షణ తరగతులలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తలారి దన్యకుమార్, టిడిపి సీనియర్ నేత దొక్కు వెంకటేశ్వరరావు, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు, తినేసి పట్టిసీమ లేక లంక అప్పారావు బిల్లా వీర్రాజు, ఆగుల్ల నాగు మద్దా రంగారావు, గంజి సురేష్ ఎర్నేటి పండు సున్నాపు వెంకట్రావు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో పోతునూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ బోదుల స్వరూప్ ( నాని) పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## వివాహ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**దెందులూరు జూన్ 6 నవభూమి :**తెలుగుదేశం పార్టీ యువ నేత, శ్రీనివాస హార్వెస్టర్ సరఫరా అధినేత పేరం శ్రీనివాసరావు గుబ్బల మంగమ్మ దంపతుల పెళ్లిరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. లింగపాలెం మండలం అయ్యప్ప గూడెం శివారు యాదవుల పేటలో శ్రీనివాస హార్వెస్టర్ సరఫరా సంస్థ కార్యాలయంలో పేరం శ్రీనివాసరావు గుబ్బల మంగమ్మ పెళ్లి రోజు వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరై వివాహ వ్యవస్థ బలోపేతం పై మాట్లాడారు. ప్రతి జంట సిల్వర్ జూబ్లీ చేసుకోవాలని భార్యాభర్తల అన్యోన్య దాంపత్యానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పేరం శ్రీనివాసరావు గుబ్బల మంగమ్మ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు

## ఉండ్రాజవరం వద్ద గోదావరి కాలువ పూడికతీత పనులను పరిశీలించిన టిడిపి నాయకులు బృందం



**దెందులూరు జూన్ 6 నవభూమి :**రైతుల అభివృద్ధి సంక్షేమానికి సాగునీటికి ఇబ్బంది లేకుండా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గోదావరి కాలవ పూడికతీతకు నిధులు మంజూరు చేయించి నాణ్యమైన వేగంగా పనులు చేయిస్తున్నారని కొవ్వలి గ్రామ మాజీ సర్పంచ్ సాగునీటి వినియోగదారుల సంఘం గోదావరి డిసి చైర్మన్ వేలమాటి రాంబాబు అన్నారు. శనివారం దెందులూరు మండలం 16 నెంబర్ జాతీయ రహదారి పక్కన గుండుగోలు సింగవరం నుండి ఉండ్రాజవరం వరకు గోదావరి కాలవలో జరుగుతున్న గోదావరి కాల్వ పూడిక తీత పనులను టిడిపి బృందం ఇరిగేషన్ ఏఈ సుబ్రహ్మణ్యం సుబ్బుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో కాలువ మరమత్తు పనులను ఎంతో నాణ్యతతో చక్కగా పనులు జరుగుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెలమాటి మోహన్ కృష్ణ, గారపాటి శ్రీనివాసరావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు

## పోతునూరులో ఘనంగా కోదండ రామాలయం రెండవ వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు జూన్ 6 నవభూమి :**దెందులూరు మండలం పోతునూరు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయ రెండవ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పోతునూరు గ్రామస్తులు ఆధ్వర్యంలో కోదండ రామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం కోలాటం భజనలను నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదరావును భక్తులకు అందజేశారు పోతునూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుకి శుభాకాంక్షలు తెలిపిన తపన సంస్థ చైర్మన్ గారపాటి చౌదరి

### బిజెపి దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర గుమ్మడి వెంకట కష్ణ చైతన్య

**దెందులూరు జూన్ 6 నవభూమి :**తెలుగుదేశం జనసేన భాజపా కూటమి విజయవంతానికి ఏలూరు జిల్లాలో కూటమి విజయానికి విశేషంగా కృషి చేసిన తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కు ఏలూరు జిల్లా డీసీసీబి బ్యాంకు చైర్మన్ గా ఎంపీ కావడం చాలా ఆనందంగా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తపన సంస్థల చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి, దెందులూరు అసెంబ్లీ నియోజవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్యకృష్ణ అన్నారు. ఏలూరు డిసిసిబి బ్యాంకు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు కు బొకేను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించిన తపన వచ్చిన సంస్థ చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి, దెందులూరు అసెంబ్లీ భాజపా నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ పలువురు ప్రముఖులు. గన్నికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.





### వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా

# శుక్రవారం సమ్మర్ క్యాంప్





**దెందులూరు జూన్ 6 నవభూమి :**పోతునూరు శాఖా గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారం సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం మరియు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమమునకు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొనినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ లంకపల్లి మహాలక్ష్మయ్య రిటైర్డ్ ఎంఈఓ,శ్రీ ఆర్.వి.రవి కుమార్ ఎంపీడీవో ఆఫీస్ ఏవో,శ్రీ శేటికం వెంకటేశ్వరరావు శ్రీకృష్ణ గురుకులం స్కూల్ మాస్టర్ పాల్గొనినారు.శ్రీ వేల్పుల ప్రభాకర్ ఎంపీపీ స్కూల్ హెచ్.ఎం అధ్యక్షత వహించినారు.ఈ వేసవి విజ్ఞాన శిబిరం ది:28/04/ 2025 నుండి ది:06/06/2025 వరకు 34 రోజులు దిగ్విజయంగా జరిగినవి.50 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ స్కూల్స్ నుండి గ్రామాల నుండి హాజరైనారు,హాజరైన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు మరియు నిర్వహించిన వివిధ పోటీలలో(చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ మొదలగు) గెలుపొందిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీద బహుమతులు,ప్రశంసా పత్రములు అందించుట జరిగినది.ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఈ సమ్మర్ క్యాంపు ఎంతగానో దోహదపడుతుందని తెలియజేసి,విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి వార్తాపత్రికలు మరియు మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులు సెల్ ఫోన్ అనే భూతాన్ని వదిలి గ్రంథాలయాం బాట పట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని విద్యార్థులకు సూచించి శుభాకాంక్షలు తెలియజేసినారు.గ్రంథాల అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు వందన సమర్పణ చేస్తూ ఈ కార్యక్రమమునకు విచ్చేసిన ముఖ్య అతిథులకు,విద్యార్థిని విద్యార్థులకు,ఇప్పటివరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించిన రిసోర్స్ పర్సన్ లకు,గ్రంథాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసి,ప్రతి ఆదివారం గ్రంథాలయంలో నిర్వహించే "చదవడం మాకిష్టం"అనే కార్యక్రమమునకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులను కోరినారు. ఈ కార్యక్రమం ఇంతటితో ముగింపు చేయడం జరిగినదని తెలియజేసి, పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంచి పెట్టడం జరిగినదని తెలియజేశారు.

# పేద ప్రజల సంక్షేమమే ఆర్డిటి లక్ష్యం

◆ ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేసేంతవరకు పోరాటం ఆగదు ◆ మాజీ ఎంపీ తలారి రంగయ్య





**అనంతపురం జూన్ 06 నవభూమి :**ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన ఆర్డిటి పరిరక్షణ పాదయాత్ర" బ్రహ్మసముద్రం మండలంలో విజయవంతంగా కొనసాగుతుంది.తలారి రంగయ్య శుక్రవారం బొమ్మగానిపల్లి నుండి పాదయాత్రను ప్రారంభించారు.టీడీపీ కార్యకర్తలు పాదయాత్రను అడ్డుకోవాలని ప్రయత్నం చేసిన రాయలప్పదొడ్డి గ్రామంలో తలారి రంగయ్య పాదయాత్రకు బ్రహ్మరథం పట్టారు.రాయలప్పదొడ్డి, కన్నేపల్లి గ్రామాలలో ఆర్డిటి లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు తలారి రంగయ్య పాదయాత్రకు ఎదురెల్లి ఆత్మీయ స్వాగతం పలికారు.ఆర్డిటి సంస్థ కోసం తలారి రంగయ్య చేస్తున్న పాదయాత్ర చాలా గొప్పదని.. పేదల పక్షాన పోరాటం చేస్తున్న తలారి రంగయ్యకు తామందరూ అండగా ఉంటామని.. పాదయాత్రను వ్యతిరేకిస్తున్న వారికి సరైన సమయంలో సరైన బుద్ధి చెప్తామని రాయలప్పదొడ్డి గ్రామస్తులు హెచ్చరించారు. ఆర్డిటి సంస్థ ద్వారా మాత్రమే తమ జీవితాలు బాగుపడ్డాయని.. అలాంటి ఆర్డిటి సంస్థ కోసం పాదయాత్ర చేస్తున్న తలారి రంగయ్యకు తామందరూ మద్దతుగా ఉంటామని కన్నెపల్లి గ్రామస్తులు తెలిపారు. తలారి రంగయ్యతో కలిసి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బి తిప్పేస్వామి, వైసీపీ ముఖ్య నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ అనంతపురం జిల్లా జీవనాడి ఆర్డిటి సంస్థ అని గత 55 సంవత్సరాల నుంచి అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఎ ని రద్దు చేయడం వల్ల విదేశీ నిధులు సంస్థకు రాకపోవడం వల్ల ఆర్డిటి సంస్థ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆర్డిటి సంస్థ ఎంతో కృషి చేస్తుందని అన్నారు.

### యోగాతో ఆరోగ్యం,మానసిక

# సమతుల్యత మెరుగుపడుతుంది

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి







**బాపట్ల-నవభూమి :** యోగా వలన ఆరోగ్యం,మానసిక సమతుల్యత మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.శుక్రవారం,యోగాంధ్రలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల మండలం నగరవనంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు.యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వికులు రూపకల్పన చేశారన్నారు.దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితికి ప్రతిపాదించారని ఆయన తెలిపారు.అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని ఆయన తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు.యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితుల్కై వారు యోగాను చేస్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారన్నారు. గతంలో గుజరాత్ రాష్ట్రంలో లక్ష 53 వేల మందితో ఒక యోగ కార్యక్రమాన్ని నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో నమోదు చేయడమైనది ఆయన తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో అత్యంత భారీగా ఒక మాస్ యోగ నిర్వహించి ఆ చరిత్రను తిరగరాయడానికి జూన్ 21వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి శ్రీకాకుళం వరకు 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు.జిల్లాలో ఈ నెలను యోగా మహోత్సవంగా జరుపుకుంటున్నామని యోగాంధ్ర అని పేరు పెట్టుకున్నామని తెలిపారు.దీనిలో భాగంగా యోగాను పర్యాటక ప్రాంతాలలో బహిరంగంగా ఒక అంశంతో నిర్వహించుకుంటున్నామన్నారు. జూన్ 21న రామాపురం బీచ్,సూర్యలంక బీచ్‌లో పెద్ద ఎత్తున వేలాది మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.యోగాను బహిరంగ ప్రదేశాలలో నిర్వహించడానికి కారణం ప్రజలను ఆకర్షితులు చేసి యోగపై ఆసక్తి పెంచి వారి ఆరోగ్యాలను మెరుగుపరచాలని సదుద్దేశంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.2047 సంవత్సరం నాటికి ఆర్థికంగా,సంక్షేమంగా భారతదేశం వికసిత్ భారత్ వైపు,రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా,మానసిక సమతుల్యతతో ప్రజలు మరింత దృఢంగా ఉండటం కోసం యోగాను మనం నిర్ణయించుకున్నామన్నారు.యోగాంధ్రకు సమాంతరంగా ప్రజల దగ్గర సౌభాగ్యమే కాకుండా మంచి మనసు,శరీరం,ఆరోగ్యం ఉండాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు.యోగాసనాలు వేయటానికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ నేటి పిల్లలే రేపటి పౌరులు అని,ప్రాచీన ఋషులు అందించిన ఈ యోగా ప్రక్రియను తెలుసుకొని ఆచరిస్తూ ఆ ప్రయోజనాలను పసిగట్టి నిత్యజీవితంలో ఒక భాగం చేసుకొని వాటి ప్రతిఫలాలను అనుభవించాలని తెలిపారు.సమాజం ఈ యోగా పరంపరను కొనసాగిస్తూ నాణ్యమైన మంచి ఉత్తమ జీవితాన్ని గడపాలని ఈ యోగా యొక్క ముఖ్య లక్ష్యం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.గంగాధర్ గౌడ్,డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసరావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా,జిల్లా అధికారులు,ఎన్‌సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీల్లో ఒక్కొక్క మహిళలకు రూ.3,000 చొప్పున లక్ష రూ. 2,వేలు అందజేత

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ఆధ్వర్యంలో మహిళలకు నగదు పంపిణీ చేసిన నాయకులు



**దెందులూరు జూన్ 6 నవభూమి :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పోయి సంవత్సరం పూర్తయిన సందర్భంగా దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం గాలాయగూడెం లోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో పూర్తయిన ఏడాది అనే కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో నగదు బహుమతులను గాలాయగూడెం పంచాయతీ జనసేన పార్టీ తరఫున గెలిచిన వార్డ్ మెంబర్, మరియు పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, తెలుగు యువత నాయకుడు దోరేపల్లి రమేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వెన్నమనేని రాజా నాయకులతో కలిసి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మొత్తం మహిళలందరికీ ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున రూ ఒక లక్ష12 వేల రూపాయలను మహిళలకు స్థానిక జనసేన టిడిపి నాయకులు కలిసి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఏనుగు రామకృష్ణ, పూజారి రాజశేఖర్, పూజారి రామచంద్రరావు ఠాగూర్, పూజారి సీతారాం, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దా దయానంద రాజు, నాయి బ్రాహ్మణ సేవాధికార సంస్థ దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ, పూజారి దుర్గారావు, దొరేపల్లి శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ రావు,జనసేన నాయకులు కార్యకర్తలు జనసేన వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యోగుల సంఘం 3వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం




**దెందులూరు జూన్ 6 నవభూమి :**వందలాదిగా తరలి వెళ్లి విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం 3వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జయప్రదం చేసినందుకు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్స్ మరియు ఏపీజీఏ సభ్యులందరికీ, పత్రిక ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు ఏలూరు జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ఎస్వి రామకృష్ణారావు, జిల్లా కార్యదర్శి బంగారయ్య, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జే. గోవిందరావు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ %ఖ=% సూర్యనారాయణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎం రమేష్ కుమార్ పిలుపుమేరకు జిల్లాలోని అనేకమంది ఉద్యోగులు ఈ రాష్ట్ర మహాసభలో పాల్గొన్నారు ప్రభుత్వంతో సఖ్యంగా ఉంటూ మన హక్కుల సాధన కోసం కృషి చేయాలని, పెండింగ్ లో ఉన్న అన్ని ఆర్థిక ఆర్థికేతర సమస్యలన్నీ తీర్చాలని రాష్ట్ర అధ్యక్షులు పిలుపునిచ్చారు నిన్న ఏలూరు నుండి బస్సుల్లోనూ సొంత వాహనాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి గంటా పద్మశ్రీ ప్రసాద్ జండా ఊపి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా, తాలూకా ఏపీ జిఏ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను తొందర్లోనే ప్రారంభిస్తాం

### మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

**అనంత పురం జూన్ 06 నవభూమి :**త్వరలో తల్లికి వందనం అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం అయినప్పటికీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు సారథంలో రాష్ట్రాన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తామని, విషం చిమ్మే వైసిపి నాయకుల మాయ మాటలు ఎవరు నమ్మకూడదని అన్ని పథకాలను అమలు చేసి సమర్థమైన పాలన అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు.శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలంలోని ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్ లో గూడా చలపతి కుమార్తె వివాహ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లె సింధూరం రెడ్డి, అనంతరం ఆమడగూరు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కోనపల్లి వారి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులైన లవన్ కుమార్ రెడ్డి, శ్వేతాలను ఆశీర్వదించిన పల్లె సింధూర రెడ్డి, ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ ఒలికి శ్రీనివాసులు, బుక్కపట్నం మండల కన్వీనర్ మల్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి గంగాద్రి, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సాంకోట ఆదినారాయణ, గూడా సోము, సమ్మిటి చంద్ర, దరిద్రం మండల నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు,



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**పార్వతీపురం-నవభూమి :**ప్రతి ఒక్కరూ యోగా చేయాలని, దీనివల్ల సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం సీతంపేట ఎన్టీఆర్ అడ్వంచర్ పార్క్‌లో యోగాంధ్ర కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత, మహిళలు, వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సు మారు 1400 మంది ఆసనాలు వేశారు. కలెక్టర్‌తో పాటు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఎంహెచ్‌వో భాస్కరరావు తదితరులు హాజరై యోగా చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగాతో మానసిక ప్ర శాంతత లభిస్తుందని తెలిపారు. 'ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తు న్నాం. ఈ నెల 21 వరకు ఈ కార్యక్ర మం జిల్లాలో కొనసాగుతుంది. అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 21న విశాఖపట్నం వస్తున్నారు. యోగాంధ్ర ముగింపు కార్యక్రమం ప్రధాని సమక్షంలో జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహి స్తుంది. దీన్ని విజయవంతం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఎంతో కృషి చేస్తుంది. ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. యోగా చేయడాన్ని అలవా టు చేసుకోవాలి.' అని అన్నారు. ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. యోగా అనేది ఒక మంచి కార్యక్రమమని, ప్రతిరోజూ యోగా చేయడం వల్ల రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి నారాయణరావు, జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి కవిత, డీపీఎంవో పీఎల్ రఘు, ఐటీడీఏ ఏపీవో జి.చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాగులో నూతన విధానం పాటించడం ద్వారా మంచి దిగుబడులు



**కోసిగి.జూన్6 (నవభూమి)** రైతులు సాగులో నూతన విధానం పాటించడం ద్వారా పంటల్లో మంచి దిగుబడులు సాధించవచ్చునని కెవికె బనవాసి హార్టికల్చర్ శాస్త్రవేత్తలు డాక్టర్ మౌనిక, యువనిపుణులు భార్గవిలు అన్నారు.శుక్రవారంనాడు మండల కేంద్రమైన కోసిగిలో కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి వాళ్ళు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ను నిర్వహించిడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే స్కీమ్స్ ఖరీఫ్ సీజన్లో సాగుచేసే పంటలు గురించి రైతులకు ,ముక్యంగా ఉల్లి,మిరప, వేరు శెనగ, ప్రత్తి మరియు సాయిల్ శ్యాంపిల్ కలెక్షన్ లిటరేచర్స్ ఇవ్వడం జరింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ,విఓ ఏ లు,అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకోండి ఎంఇఓ



**మాడుగుల జూన్ 7 నవభూమి :**మాడుగుల : మాడుగుల కేజీబీవి పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ లు ఎం పాండురంగా రావు , బి దేవుడమ్మ శుక్రవారం తెలిపారు. పాఠశాలలో హెడ్ కుక్ అసిస్టెంట్ కుక్ , చౌకిదర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని చెప్పారు.హెడ్‌కుక్ అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఎటువంటి విద్యార్హతలు అవసరం లేదని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు మండల విద్యాశాఖ కార్యాలయానికి ఈ నెల 10 వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అల్లాహ్ ఆశీస్సులు మెండుగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి




**ఆత్మకూరు నవభూమి జూన్ 6 :**ప్రజలపై అల్లహ్ ఆశీస్సులు మెండుగా ఉండాలని, శనివారం జరిగే బక్రీద్ పండగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి శుక్రవారం బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని, అప్పుడే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనవచ్చునని త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ ను ముస్లీంలు భక్తిశ్రద్దలతో జరుపుకోవాలన్నారు.తమకు ఉన్న దాంట్లోనే ఇతరులకు కొంచెం పంచిపెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగచేస్తుందన్నారు. ముస్లిం సోదరి సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పేరం నాగలక్ష్మి అద్దంకి వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షురాలుగా నియామకం



**మేదరమెట్ల, జూన్ 6 (నవభూమి)**మేదరమెట్ల గ్రామానికి చెందిన పేరం నాగలక్ష్మి కి అద్దంకి నియోజకవర్గ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు విడుదలయ్యాయి.నాగలక్ష్మి గతంలో మేదరమెట్ల గ్రామ సర్పంచ్‌గా పనిచేసి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి, ప్రజల మన్ననలు పొందారు. పార్టీలో కూడా ఆమె సేవలు విశేషంగా ఉన్నాయని, ఎస్టీ వర్గానికి నేటి తరంలో అవసరమైన నాయకత్వాన్ని అందించగలరు అనే నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% "నాపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యత అప్పగించిన అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త హనిమిరెడ్డి కి, మాజీ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కి, రాష్ట్ర సీనియర్ నాయకులు వైవిభద్రారెడ్డి కి, మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.తన నియామకాన్ని గౌరవంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. "పార్టీ ఆశయాలను గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి, వైయస్సార్ కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు పనిచేస్తాను. నాపై ఉంచిన నమ్మకాన్ని నిజం చేస్తాను" అని నాగలక్ష్మి చెప్పారు.

## గోలి రమణ బాబు అద్దంకి వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా నియామకం



**మేదరమెట్ల, జూన్ 6 (నవభూమి)** :అద్దంకి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా కొరిసపాడు గ్రామానికి చెందిన గోలి రమణ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైసీపీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.గతంలో పంచాయతీ నంబర్‌గా సేవలందించిన గోలి రమణ బాబు, గ్రామ అభివృద్ధికి చురుకుగా పనిచేసిన వారు. సామాజిక సేవలో ఆయన చూపిన నిబద్ధతను గుర్తించిన పార్టీ, ఈ కీలక బాధ్యతను అప్పగించింది.ఈ సందర్భంగా గోలి రమణ బాబు మాట్లాడుతూ, "తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించిన అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త హనిమిరెడ్డి కి, మాజీ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కి, రాష్ట్ర సీనియర్ నాయకులు వైవి భద్రారెడ్డి కి, మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జునకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ కోసం మరియు బీసీ సామాజిక వర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# పకృతి వనరులు కాపాడే బాధ్యత మనది

◆ ఒక ప్రక్క ఆ వనరులను నరికి వేయటం ఏమిటి ఈ తీరు అని ప్రజల ప్రశ్న



**అమలాపురం. మే6.( నవభూమి ప్రతినిధి )**పకృతి వనరులను కాపాడే బాధ్యత మనదే ప్రపంచ పర్యావరణ కార్యక్రమంలో పాల్గొని. మొక్కలు నాటుతున్న ఒక ప్రక్క నాయకులు ఒక ప్రక్క అధికారులు ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ కాలుష్యం . . తీవ్రతరం తో అనేక పకృతి వైపరీత్యాలు సంభవిస్తున్న సంగతి మన అందరికీ . తెలిసిందే పకృతి సమతుల్య దెబ్బ తినడం కారణంగా జీవరాసులన్నిటికీ మనుగడ దుర్భేద్యం అని సైంటిస్టులు మేధావులు అంటున్నారు ప్రజలలో పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ఈ ప్రాంతంలో వృక్ష సంపద పెంపొందించేలా ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవని గుర్తించాలని ఒకపక్క నాయకులు ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలకు నీడనిచ్చే మొక్కలు సరఫరా గతంలో చేశారు ఆ మొక్కలతో పాటు పర్యావరణ సమస్తుల్యత పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా పర్యావరణ శాఖ కూడా పర్యవేక్షిస్తున్నారు యువత ప్రజలు పర్యావరణ పై అవగాహన కలిగి ఉండాలని పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబు ఒక ప్రక్క కోరుచున్నారు పకృతి వ నర్లు కాపాడే బాధ్యత మనదే అని ఒక ప్రక్క అధికారులు రాజకీయ నాయకులు ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేయించి పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఒకపక్క మొక్కలు నాటుతున్నారు తీరా చూస్తే మామిడి కుదురు మండలం నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిధిల స్థితిలో ఉండటం కారణంగా దానచెంతనే నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించారు ఆ భవనంలోనే వైద్య సేవలు నడుస్తున్నాయి కానీ పూర్వం నిర్మించిన శిధిల స్థితిలో ఉన్న భవనం చుట్టుపక్కల పర్యావరణాన్ని రక్షించేటట్టు చుట్టూ పచ్చని చెట్లు ఉన్నవి ఆ చెట్లను నరికి వేయటం వల్ల పర్యావరణానికి తూట్లు వేయటం కదా అని ప్రజలు వాపోతున్నారు ఆరోగ్య కేంద్రం చుట్టూ చక్కని పచ్చని చల్లదనాన్ని ఇచ్చే చెట్లు ఉండటం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ఉన్నదని ఇప్పుడు ఆ చెట్లు కొట్టేయడం వల్ల మండుటెండల్లో ఉండవలసి వస్తుందని హాస్పటల్ లోకి వచ్చిన పేషెంట్లు ఆ గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు పర్యవరాన్ని రక్షించే అధికారులు ఈచెట్లను నరికి వేయటం వెనక స్థానిక కొంతమంది వైయస్సార్సీపి నాయకులు కంప్లైంట్ లు పెట్టి అధికారులపై ఒత్తిడి తెచ్చి చేయించి ఉంటారని ప్రజల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి ఈ చెట్లు నరికేయటం ఏమిటి అని కొంతమంది మేధావులు ప్రశ్నిస్తున్నారు దీనిపై . ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని అలాగే హరిత ట్రిబ్యునల్ కి పర్యావరణ మంత్రిత్వ శాఖకి ఫిర్యాదు చేస్తామని సామాజిక వేత్తలు అంటున్నారు.

# బయోడీజిల్ పేరుతో బంక్ ఏర్పాటు



**నిడదవోలు-నవభూమి :** ఇప్పటి వరకూ ఇసుక మాఫియా చూశాం.. మట్టి మాఫియా.. డీజిల్ మాఫియా ఎక్కడైనా చూశారా.. చూడలేదంటారా.. అయితే ఇప్పుడు చూసేయవచ్చు. ఒకసారి నిడదవోలు మండలం పురుషోత్తపల్లి వెళితే అక్కడ ఏకంగా ఒక బంక్‌నే ఏర్పాటు చేసేశారు.. యథేచ్ఛగా బయోడీజిల్ పేరుతో డీజిల్ విక్రయిస్తూ దందాకు తెరలేపారు.. అది కూడా హెచ్‌పీ స్టిక్కర్‌తో ఉన్న ట్యాంకర్‌ను ఒక బొలెరో వాహనాన్ని ఏర్పాటు చేసుకుని ఎక్కడికి కావాలంటే అక్కడికి డీజిల్ తరలిస్తూ దందా సాగిస్తున్నారు. సాధారణంగా ఏ బంక్‌లో చూసిన లీటర్ డీజిల్ రూ. 96ల వరకూ ఉంది. . ఈ బంక్ నుంచి డోర్ డెలివరీ చేసినా రూ.75లు మాత్రమే. అలా ఎలా అంటారా.. ఒకసారి దందా ఎలా సాగిస్తున్నారో మీరే తెలుసుకోండి మరి.. ఆ దారిలో వెళ్లే వాహనాలు చాలా తక్కువ.. అయి తే ఆ దారిలో మాత్రం ఒక బంక్ ఉంటుంది.. చూసిన వారెవరికైనా ఇక్కడ బంక్ ఎందుకు అనే అనుమానం రాక మానదు.. ఎందుకంటే డీజిల్ బంక్ అనే బోర్డు తప్ప ఇంకేం ఉండదు. దీనిపై అనుమానం వచ్చిన 'ఆంధ్రజ్యోతి' ఆరా తీస్తే అసలు దందా బయటపడింది. మట్టి, ఇసుకను మించి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ డీజిల్ మాఫియా చెలరేగిపోతుం దనే విషయం బయటపడింది. పేరుకు మాత్ర మే బయో డీజిల్ బంక్ ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి డీజిల్‌తో పాటుగా బయోడీజిల్ పేరుతో క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుని డీజిల్ మాఫియాకు తెరలేపుతున్నారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీ హెచ్.పీ పేరుతో ఏకంగా ట్యాంకర్ ఉన్న వాహనాన్ని తయారు చేయించి అడిగిన చోటుకు నేరుగా వచ్చి అన్‌లోడ్ చేసి వెళ్లిపోతున్నారు.పగలు రాత్రి తేడా లేకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి డీజి ల్ దందా నడుపుతున్నా ప్రభుత్వ అధికారుల మౌనంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.బయోడీజిల్ పేరు ఎక్కడ?తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండ లం గోపవరం నుంచి డి.ముప్పవరం వెళ్లే దారి లో పురుషోత్తపల్లి సమీపంలో బయో డీజిల్ బంక్ ఏర్పాటైంది.మాఫియా ఈ బంక్‌ను అడ్డాగా చేసుకుని డీజిల్ బంక్ అంటూ బోర్డు పెట్టేసింది. తెలంగాణ, మహారాష్ట్ర నుంచి పరి శ్రమల క్రూడాయిల్‌ను తెప్పిస్తూ దీంతో పాటు గా అప్పుడప్పుడు బయోడీజిల్ దిగుమతి చేసు కుంటున్నారు.ఆ తరువాత లారీ యజమా ను లను బయోడీజిల్ అంటూ బురిడీ కొట్టిస్తు న్నారు.కేంద్రపాలిత ప్రాంతం యానాం నుంచి దొడ్డి దారిన బిల్లులు లేకుండా తక్కువ ధరకు డీజిల్ తెప్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ఈ డీజిల్‌ను ఇసుక ర్యాంపుల వద్ద ఇసుక లారీలకు ప్రత్యేకంగా హెచ్‌పీ స్టిక్కర్‌తో తయారు చేయించిన వాహ నం ద్వారా అనధికారికంగా సరఫరా చేస్తున్నారు.డీజిల్ లీటర్ రూ.75ఈ డీజిల్ దందా కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నుంచి వచ్చే అనధికార డీజిల్‌తో పాటుగా బయో డీజిల్ అంటూ ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న రెండో రకం క్రూడాయిల్‌ను యథేచ్ఛగా విక్రయించేస్తున్నారు. దీనిపై కూపీ లాగగా ఆ బంక్ పేరుతో ఒక ట్యాంకర్ బయో డీజిల్ బిల్లుతో వస్తే మరో ఆరు ట్యాంకర్ల క్రూడాయిల్ అనధికారికంగా వస్తుందని అలాగే యానాం నుంచి డీజిల్ ఎటువంటి బిల్లులు లేకుండా లారీలకు లారీలు దొడ్డిదారిన ఇక్క డకు వస్తున్న విషయం బట్టబయలైంది. పురు షోత్తపల్లి బంకు నుంచి య?థేచ్ఛగా డీజిల్ దందా సాగుతున్నా అధికారుల మౌనం వెనుక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పెట్రోల్ బంకుల్లో సుమారు రూ.96లకు లీటర్ డీజిల్ ధర ఉండగా అడిగిన చోటుకే వచ్చి సుమారు రూ.75లకే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే డీజిల్, బయోడీజిల్, డీజల్ పేరుతో క్రూడ్ అయిల్ సరఫరా చేస్తున్నారు.ఇసుక లారీ యజమాను లు ఇవి తక్కువ ధరకు రావడం తమకు కావ లసిన చోటుకు వచ్చి అందించడంతో ఈ డీజిల్ మాఫియాకు పూర్తిగా సహకరిస్తున్నారు.ఈ డీ జిల్ మాఫియాపై అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందనలేదని ప్రముఖ కార్పొరేట్ కం పెనీ డీజిల్ డీలర్ ఆవేదన వ్యక్తం చేశారు.హెచ్.పి.కంపెనీ పేరుతో వాహనండీజిల్ మాఫియాకు సుమారు 3 వేల లీట ర్లు కలిగిన ట్యాంకర్‌తో బొలేరో వాహనాన్ని సి ద్ధం చేశారు.ఆ ట్యాంకర్ వెనుక భాగంలో డీజి ల్ కొట్టేందుకు గన్, డిజిటల్ ఎక్విప్ మెంటు ఏర్పాటు చేసింది. దీనిపై ఎవరికి అనుమానం రాకుండా.. అనుమతులు లేకుండానే హెచ్‌పి (హిందుస్థాన్ పెట్రోలియం) కంపెనీ లోగోను పెయింట్ వేయించేసింది.ఈ వాహనం ముందు నుంచి చూస్తే బొలేరో వాహనంలా కనిపి స్తుం ది. వెనుక చూసే వారికి మాత్రమే ట్యాం కర్ లా కనిపిస్తుంది. ఈ వాహనానికి ఎటువంటి అనుమతులు లేకుండానే లారీ స్టాండులో ఉన్న లారీలకు, జిల్లాలోని ఇసుక ర్యాంపుల్లో ఉండే లారీలకు నేరుగా పోయి డీజిల్ సరఫరా చేస్తు న్నారు. చూసేవారికి హెచ్.పి కంపెనీకి చెందిన ఆయిల్ ట్యాంకర్‌లా నమ్మిస్తూ ఇలా అనధికారి కంగా య?థేచ్ఛగా డీజిల్ దందా సాగిస్తోంది.

# ప్రారంభానికి అధికారుల సన్నాహాలు

**(కాకినాడొ-నవభూమి) :**పేదల ఇంటి కల నెరవేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళుతోంది. ఈ నెల 12వ తేదీకి జిల్లాలో చాలా మంది పేదల సొంతింటి కల నెరవేర్చి గృహ ప్రవేశాలు చేయించాలనే మంచి ఆలోచనతో అధికారులకు లక్ష్యాలను నిర్దేశించింది.సీఎం చంద్రబాబు పేదల ఇళ్ల నిర్మాణ కల సాకారం చేయడానికి పూర్తి స్థాయిలో సన్నాహాలు చేస్తున్నారు. గత ప్రభుత్వ లేఅవుట్లలో మ?ధ్యలోనే నిలిచిపోయిన పేదల ఇళ్లకు ఆర్థిక సాయం అందించి పూర్తి చేయడం, సొంత స్థలాలు ఉన్న వారికి ఇళ్లు నిర్మించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.అందులో భాగంగా ఈనెల 12న సామూహిక ఇళ్ల ప్రార ంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. కోనసీమ జిల్లా లో 6,300 ఇళ్లు, కాకినాడ జిల్లాలో 6వేల వరకు ప్రారంభించనున్నారు. కోనసీమలో ద్రాక్షారామ లోని వెలం పాలెం లేఅవుట్, కాకినాడలోని కరప మండలం వేలంగిలో సామూహిక ఇళ్లను ప్రారంభించనున్నారు. సొంత స్థలాలు ఉన్న వారు ఇళ్లు నిర్మించుకునేలా ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో వచ్చిన దరఖాస్తుదారుల వివరాలను కేంద్రప్రభుత్వ హౌసింగ్ వెబ్‌సైట్‌లో నమోదు చేసి అనుమతులు ఇవ్వనున్నారు.ఖాళీ స్థలాలపై సీఎం దృష్టి..ప్రభుత్వం మారడంతో వీటిపై సీఎం చంద్ర బాబు దృష్టిసారించారు. వేల కోట్లు వెచ్చించిన లే అవుట్ల పరిస్థితిపై కలెక్టర్ల ద్వారా నివేదిక సిద్ధం చేయిస్తున్నారు.ఈ మేరకు ఉమ్మడి జిల్లా లోని లే అవుట్లలో 1.70 లక్షల స్థలాలు ఖాళీగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ప్రధానంగా కాకినాడ జిల్లాలో 1.06 లక్షల స్థలాలు పూర్తిగా ఖాళీగా ఉన్నాయని తేల్చారు. ఇందులో కొమర గిరి, కరప, రౌతులపూడి, తుని, కోటనందూరు, ఏలేశ్వరం,తాళ్లరేవు తదితర మండలాల్లో లేఅ వుట్లు ఉన్నట్టు గుర్తించారు. కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో 64 వేల వరకు స్థలాలు ఖాళీగా ఉన్నట్టు గుర్తించారు. ఇందులో అసలే మాత్రం పనికిరానివి ఎన్ని? శ్మశానాల పక్కన ఉన్నవి ఎన్ని అనేది సైతం త్వరలో తేల్చబోతు న్నారు.దీని ఆధారంగా పట్టాలు రద్దు చేస్తారు.నాడు జగన్ ఆరంభించినా..నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు పేరుతో అప్పటి జగన్ ప్రభు త్వం 2020 డిసెంబర్ 25న పథకం ప్రారంభించింది. ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా లోని పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లిలోని కొమరగిరిలో అప్పటి సీఎం జగన్ ఈ పథకాన్ని ప్రారంభించారు. కాకినాడ నగరానికి చెందిన 16 వేల మంది లబ్ధిదారులకు పిఠాపురం నియో జకవర్గం యు.కొత్తపల్లి మం డలంలోని కొమరగిరిలో 250 ఎకరాలు కొను గోలు చేశారు. ఇక్కడ సైతం ఇళ్ల నిర్మాణం పాతిక శాతం కూడా పూర్తికాలేదు.పైగా ఇక్కడ అప్పటి సీఎం జగన్ పథకాన్ని ప్రారంభించగా, పూర్తిగా విఫలమైంది. ఇలా ఎక్కడికక్కడ ఉమ్మడి జిల్లాలో అనేక లేఅవుట్లు ఇళ్ల నిర్మాణం జరగక దిష్టిబొమ్మల్లా మారాయి.నాడు 3.84 లక్షల మంది ఎంపిక..ఉమ్మడి జిల్లాలో సొంతిళ్లు లేని 3.84 లక్షల మందిని పథకానికి ఎంపిక చేశారు. తొలివిడత కింద ఉమ్మడి జిల్లాలో 1.53 లక్షల మందిని గుర్తిం చారు.ఈ మేరకు 7,218 ఎకరాలు అవసరం కాగా 1,856 ఎకరాల ప్రభుత్వ భూమి అందు బాటులో ఉన్నట్లు గుర్తిం చారు. దీంతో 5,362 ఎకరాల ప్రైవేటు భూములను ఇళ్ల స్థలాలకు సేకరించారు.ఇందుకు ఏకంగా రూ.2,566 కోట్లు ఖర్చు చేశారు.నాడు ఒక్కో అధికార పార్టీ ఎమ్మెల్యే అప్పట్లో కోట్లలో మెక్కేశారు. ఎకరం రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు ముందే కొనుగోలు చేసి అవే భూములను తమ పలు కుబడితో రూ.42 లక్షల చొప్పున ప్రభుత్వానికి అంటగట్టి జేబులు నింపేసుకున్నారు. ఇలా సేకరించిన ఇళ్లస్థలాలు అసలు ఇళ్ల నిర్మాణానికి అనువుగా లేవని అప్పట్లో లబ్ధిదారులు పెదవి విరిచినా పట్టించుకోలేదు.ఒక్క కాకినాడ జిల్లాలోనే 359 లేఅవుట్లలో 77,896 ఇళ్లు నిర్మించి తీరాల్సిందే నని అధికారులపై ఒత్తిడి తెచ్చారు. తూర్పు గోదావరి జిల్లాలో 321 లేఅవు ట్లలో 68 వేల ఇళ్లు కట్టించాలని భావించారు. లేఅవుట్లు ఏమాత్రం అనుకూలంగా లేకపోవడంతో లబ్ధిదారులు అసలు కన్నెత్తి చూడలేదు.'తూర్పు'న లెక్క ఇలా..తూర్పుగోదావరి జిల్లాలో 10,794 పేదల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా యం త్రాంగం పని చేస్తోంది.ఈ మేరకు కలెక్టర్ పి.ప్రశాంతి టార్గెట్ నిర్ణయించి ఆయా లేఅవుట్ల వారీ ప్రత్యేకా?ధికారులను నియమించి పనులు పరుగులు పెట్టిస్తున్నారు.ఇప్పటి వరకూ 5957 ఇళ్లు పూర్తయ్యాయి.ఇంకా 4837 ఇళ్ల నిర్మాణం పెండింగ్‌లో ఉంది.ఈ నెల 7వ తేదీకి మరో 2419 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.ఇప్పటికి అందులో 62 పూర్తి చేశారు. ఇంకా జిల్లాలో 310 ఆర్‌సీ లెవల్, 1144 రూఫ్ లెవల్‌లో ఉన్నాయి.వాటిని ముందుగా పూర్తి చేసే ఆలో చన ఉంది. బేస్‌మెంట్ లెవల్‌లో 5714, లింటల్ లెవల్‌లో 2193 ఉన్నాయి.అవిప్పుడే పూర్తయ్యే అవకాశం లేదు. ఇళ్ల నిర్మాణ లక్ష్యాలతో ముందుకు వెళ్లే అధి కారులకు కొన్ని ఇబ్బందులతో ఒత్తిడికి గురవుతున్నారు.తూర్పున మండలాల వారీ ఇలా..రాజమండ్రి అర్బన్‌కు చెందిన 3096 ఇళ్లను వెలుగుబందలో నిర్మించడం లక్ష్యంగా పెట్టుకు న్నారు. ఇప్పటికే 2327 పూర్తయ్యాయి. ఇది 75 శాతం.769 పెండింగ్‌లో ఉన్నాయి. అనపర్తిలో 685 లక్ష్యం కాగా 156 పూర్తయ్యాయి.

## చిత్రావతి నదిపై 29 లక్షలతో పర్యాటకుల సౌకర్యార్థం స్నానపు గాట్లు నిర్మాణానికి శ్రీకారం

### స్నానపుగాట్లు ఏర్పాటుకై భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంత పురం జూన్06 నవభూమి :**కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు నడియాడినటువంటి పుణ్య ప్రదేశం చిత్రావతి నదిని సుందరీ కారణంగా తీర్చిదిద్దడమే కాకుండా పుట్టపర్తికి వచ్చే పర్యాటకులకు పవిత్ర చిత్రావతి నదిలో స్నానం ఆచరించుటకై స్థానపు గాట్లు నిర్మాణముకై భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. భగవాన్ సత్యసాయిబాబా నడియాడిన పుణ్యభూమి చిత్రావతి నదిలో దేశ విదేశీ భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. భక్తుల సౌకర్యార్థం చిత్రావతి నది తీరాన 29 లక్షలతో ఐదు స్నానపుగాట్లను ఏర్పాటు చేసేందుకై నేడు భూమి పూజ కార్యక్రమం నిర్వహించామనిచిత్రావతి నది తీర ప్రాంతంలో స్నానపు ఘాట్లతో పాటు సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలోపు చిత్రావతి నది తీరాన్ని పర్యాటకులను ఆకట్టుకునే విధంగా సుందరీ కారణంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తో పాటు ఇరిగేషన్, మున్సిపల్, అధికారులు. సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తెలుగుదేశం నాయకులు రామ్ లక్ష్మణ్, బుక్కపట్నం మండల కన్వీనర్ మల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, యూనిట్ ఇన్చార్జ్ ఉమాపతి, రెండవ వార్డ్ ఇంచార్జ్ శేషు, పాపారెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం


### పుట్టపర్తి అభివృద్ధిపై జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం జూన్ 06 నవభూమి** :పుట్టపర్తిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయండి పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తిని పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా నేడు ప్రముఖ జయాలుకాస్ జ్యువలరీ కంపెనీ ప్రతినిధులు కోటి రూపాయలతో పలు అభివృద్ధి కేషన్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారని.వాణిజ్య సంస్థల సామాజిక బాధ్యత నిధి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రముఖ కంపెనీలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.శుక్రవారం పుట్టపర్తి లోని జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అధ్యక్షతన జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు టూరిజం ఇరిగేషన్ జిల్లా అధికార యంత్రాంగం తో పుట్టపర్తి అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తమ వంతు చేయుతనివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను ఎమ్మెల్యే కోరారు. పుట్టపర్తిని పర్యాటకంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా ప్రకృతభంగా సత్య సాయిబాబా నడవడానికి చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్ది ఫుట్పాత్తులు లైటింగ్స్ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పార్కులు వంటివి అభివృద్ధి పనులకై శ్రీకారం చుదుతున్నామని తెలియజేశారు.

## పేదరిక నిర్మూలన చేయవలసిన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి

### ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల-నవభూమి :** పీ4 సర్వేలో గుర్తించిన పేదలను ఆదుకొని పేదరిక నిర్మూలన చేయవలసిన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు.మండలం నల్లమోతు వారిపాలెం గ్రామంలో పి 4 సర్వేపై జరిగిన గ్రామ సభలో ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ పలు అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్త పరిచి ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు.పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్ సర్వేలో భాగంగా పేదలను గుర్తించటం హర్షించదగిన విషయం అన్నారు.అయితే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గుర్తించిన పేదలను ఆదుకోనే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని తప్పు ఎవరినో దత్తత తీసుకోమని చెప్పటం సరైన పద్ధతి కాదని సూచించారు.పి 4 సర్వేలో గుర్తించిన పేదలను అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రజలు దత్తత తీసుకుని సహాయం చేస్తూ అభివృద్ధి పథంలో నడిపించాలి అని ప్రభుత్వ పెద్దలు పిలుపునివ్వడం బాధాకరమని ఆయన అభిప్రాయం తెలిపారు.ప్రభుత్వ అధికారులకు ఎన్నో రకాలుగా ఉద్యోగ బాధ్యతలు ఉంటాయని అదనంగా గ్రామాల్లోనూ,మండలాల్లోనూ పేదల కుటుంబాలను దత్తత తీసుకోమని చెప్తే వారి పై భారం ఎక్కువై ఇబ్బంది పడతారని తద్వారా పాలన గాడి తప్పే ప్రమాదం ఉండవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ పి.వెంకటేశ్వరరావు,యూనిట్ ఇన్చార్జి మాదా శ్రీనివాసరావు,టీడీపీ ఇన్చార్జి మునిపల్లె చిన్న,గ్రామస్తులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
శనివారం
07,జూన్, 2025


# అభివృద్ధి కరువై.. ఆహ్లాదం కనుమరుగై



**పలాస-నవభూమి** పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల మధ్యలో ఉన్న నెహ్రూ పార్కు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఆడుకునేందుకు ఒక్క ఆట వస్తువు కూడా ఇక్కడ ఉండదు. మరోవైపు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దీంతో ఆహ్లాదం కోసం ఎవరైనా ఈ పార్కుకు వెళ్తే నిరాశ తప్పడం లేదు. ఇది ఒకప్పుడు ముత్యాలమ్మ కోనేరు. 18ఏళ్ల కిందట రూ.20లక్షలతో దీనిని పార్కుగా మార్చి.. అప్పటి సీఎం దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. నెహ్రూపార్కుగా నామకరణం చేశారు. అప్పటి మునిసిపల్ చైర్మన్, ప్రస్తుత ఏపీ ట్రేడ్‌ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు ఆధ్వర్యంలో మూడేళ్లపాటు పార్కును ఆహ్లాదంగా ఉంచారు. చుట్టూ కంచెతోపాటు పార్కులో సుందరీకరణ, పిల్లలు ఆహ్లాదం కోసం బల్లలు, చిన్నచిన్న బొమ్మలు, పూలమొక్కలు, గడ్డి పెంచుతూ పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. అనంతరం అధికారులు, పాలకులెవరూ దీనిని పట్టించుకోకపోవడంతో.. ప్రస్తుతం పార్కు నామరూపాలే లేకుండా పోయాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో పార్కు అభివృద్ధికి రూ.45లక్షలు మంజూరు చేశారు. ఉన్న గట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తు చేయడం, చెరువులో చుట్టూ ప్రహరీ నిర్మించి సగంలో పనులు నిలిపేశారు. విజయవాడకు చెందిన ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించి.. ఇంజనీరింగ్ అధికారులు చేతులు దులుపుకొన్నారు. పనులేవీ పూర్తికాకపోవడంతో పార్కు నామరూపాలు లేకుండా.. స్వరూపమే మారిపోయింది. ప్రస్తుతం ఈ పార్కును వాకర్లు వినియోగించుకుంటున్నారు. వారే స్వచ్ఛందంగా పార్కు చుట్టూ బల్లలు వేస్తు ప్రజలకు ఉపసమనం కలిగిస్తున్నారు.

## మాడుగులలో మెగ జాబ్ మేళా



**మాడుగుల జూన్ 7 నవభూమి** :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగ జాబ్ మేళా నిర్వహించారు.ఏపీ స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యం లో ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ మెగా జాబ్ మేళా లో దాదాపు 20 కంపెనీలు పాల్గొన్నాయి.ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దాదాపు 20 కంపెనీలు హాజరయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో పలు కంపెనీ హెచ్ ఆర్ లు , అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంత పురం జూన్ 06 నవభూమి** :త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం, ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో ఎల్లప్పుడూ మత సామరస్యం వెల్లివిరియాలన్నారు. బక్రీదు సందర్భంగా ముస్లిం సోదరులకు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం



**మాడుగుల జూన్ 7 నవభూమి** :మాడుగుల : మండలం లోని కేజే పురం జంక్షన్ లో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి 15 వ వార్షిక కళ్యాణ మహొత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ రాపేటి రామ కొండలరావు కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమం భక్తులు అధికంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు కర్లపాలెం జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు



**బాపట్ల-నవభూవి** : ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్‌కు కర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 4గురు విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ ఎంపిక య్యారు .పాఠశాలలో చదివే పిల్లి వినూత్న, షేక్ శంషాధి,షేక్ సుబాన,పెదపూడి సుశీలు ఎంపికైయ్యారు.విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ,విశాంత్ర ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ అభినందనలు తెలియజేశారు.

## ఆర్మీ క్యాంటీన్‌లలో మాజీ సైనికులకు గల ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**బాపట్ల-నవభూమి** : హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా సికింద్రాబాద్ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అనంతపూర్, చిత్తూరు ,ఒంగోలు, గిద్దలూరు, గుంటూరు ,శ్రీకాకుళం, పలాసలలో ఆర్మీ క్యాంటీన్‌లలో మాజీ సైనికులకు,మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు పలు రకాల ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆశావహులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.అసిస్టెంట్ మేనేజర్,అకౌంటెంట్,అకౌంట్స్ క్లర్క్,బిల్లింగ్ క్లర్క్,సేల్స్ అసిస్టెంట్,ఎలక్ట్రీషియన్, జనరల్ డ్యూటీస్‌కు చెందిన పోస్టులకు అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.జీతం రూ.23,500 నుంచి రూ.16,500 వరకు ఉన్నట్లు తెలిపారు.ఇంటర్వ్యూలకు తీసుకెళ్లవలసిన అన్ని రకాల డాక్యుమెంట్స్ కొరకు,ఇంటర్వ్యూల తేదీల కొరకు ఏ విషయానికి అయినా సరే రాష్ట్ర వ్యాప్తంగా ఏపి ఆర్ఎంఎస్ఎస్‌కు అనుబంధంగా ఉన్న అన్ని అసోసియేషన్‌లలో మీకు కావలసిన సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు.స్థానిక అసోసియేషన్‌లను సంప్రదించి, ఈ యొక్క ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన పిలుపునిచ్చారు.

## మతసామరస్యానికి ప్రతిక బక్రీద్



**బాపట్ల-నవభూమి** : మతసామరస్యానికి ప్రతిక బక్రీద్ అని ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు సోదరీమణులు ఎంతో సంతోషంగా బక్రీద్ పండగను జరుపుకోవాలని, బక్రీద్ పండుగ సందర్భంలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా ఏర్పాట్లు చేయాలని కోరుతూ ముస్లిం సోదరులందరికీ బక్రీద్ ఉమ్మడి అన్నం సతీష్ ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

# కుప్పంలో హరియాణా గ్యాంగ్ హల్‌చల్




**కుప్పం-నవభూమి ::** కుప్పంలో మంగళవారం రాత్రి హరియాణాకు చెందిన గ్యాంగ్ హల్‌చల్ చేసింది. సినీ ఫక్కీలో జరిగిన ఈ ఘటనపై పోలీసుల నుంచి ఆలస్యంగా అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మన జిల్లాలో అనేక నేరాలతో సంబంధం ఉన్న హరియాణాకు చెందిన అంతర్జాతీయ దోపిడీ దొంగల ముఠా కుప్పం వైపు వస్తున్నట్లు జిల్లా కేంద్రంలోని ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా స్థానిక పోలీసులకు మంగళవారం రాత్రి సమాచారమందింది. వెంటనే కుప్పం రూరల్ సీఐ మల్లేశ్ యాదవ్, గుడుపల్లె ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బందితో కలిసి వెదకడానికి బయల్దేరారు. మార్గమధ్యంలోని వ్యవసాయ మార్కెట్టు యార్డు వద్దకొచ్చేసరికి కుప్పంవైపు వేగంగా వస్తున్న ఒక స్కార్పియో వాహనం వారికి ఎదురువచ్చింది. తమకున్న సమాచారంతో ఆ వాహనంలోనే హరియాణా గ్యాంగ్ ఉందని నిర్ధారించుకున్న ఎస్ఐ శ్రీనివాసులు దాన్ని ఆపడానికి ప్రయత్నించారు. అందులోని దుండగులు ఏమాత్రం ఆగకుండా ఎస్ఐ మీదకే వాహనాన్ని తీసుకొచ్చి.. తొక్కించబోయారు. ప్రమాదాన్ని ఊహించిన కుప్పం రూరల్ సీఐ మల్లేశ్ యాదవ్ వెంటనే వాహనంలోని దుండగులపై ఓ రౌండ్ కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. అయినా అతను వాహనాన్ని ఆపకుండా.. వెనక్కు మళ్లించి తిరుపత్తూరు మార్గంలోకి తిప్పాడు. ఆ వాహనాన్ని పోలీసులు మరో వాహనంలో వెంబడించారు. అతివేగంగా వెళ్లిన దుండగులు ప్రయాణించే వాహనం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద ఒక గార్మెంట్ ఫ్యాక్టరీ సందులో మలుపు తిరిగి మాయమైంది. వెంటాడిన పోలీసులకు పరమసముద్రం చెరువు గట్టుమీద ఖాళీ వాహనం వాహనం కనిపించింది. అప్పటికే దుండుగులు వాహనాన్ని వదిలి పరారయ్యారు. వాహనంలో డ్రైవర్‌తోసహా సుమారు ఐదుగురు ఉన్నట్లు తెలుస్తోంది. డీఎస్పీ పార్థసారథి ఆధ్వర్యంలో కుప్పం రూరల్ సీఐ మల్లేశ్ యాదవ్, అర్బన్ సీఐ శంకరయ్యలతోపాటు కుప్పం పోలీసు డివిజన్ సిబ్బంది మొత్తం మంగళవారం రాత్రినుంచే దుండగులకోసం గాలింపు మొదలుపెట్టారు. దుండగులు విడిచిపెట్టిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రం నుంచి రెండు స్నిఫర్ డాగ్స్‌ను తెప్పించి వాటి ద్వారా గాలింపు జరిపారు. ప్రస్తుతం గాలింపు కొనసాగుతోంది.జిల్లాలోని అనేక నేరాలతో సంబంధంహరియాణా గ్యాంగ్‌కు జిల్లాలో జరిగిన అనేక నేరాలతో సంబంధం ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఎర్రచందనం అక్రమ రవాణా, ఇళ్ల దోపిడీలు, పశువుల దొంగతనాలు వంటి తీవ్రమైన నేరాల్లో వీళ్లు నిందితులని సమాచారం. హరియాణా నుంచి వచ్చిన గ్యాంగ్ పొరుగునే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో మకాం వేసి మన జిల్లాలో నేరాలకు పాల్పడుతుందని తెలిసింది.త్వరలోనే పట్టుకుంటాం: డీఎస్పీ ఈ సంఘటనపై డీఎస్పీ పార్థసారథిని వివరణ కోరగా.. హరియాణాకు సంబంధించిన దోపిడీదారుల ముఠా కుప్పం వైపు వస్తున్నట్లు చిత్తూరు నుంచి తమకు మంగళవారం రాత్రి సమాచారమందిందని చెప్పారు. కుప్పం వ్యవసాయ మార్కెట్టు సమీపంలో వాహనాన్ని గుర్తించి అడ్డుకోబోయిన పోలీసులపై వారు వాహనాన్ని నడపడానికి ప్రయత్నించారన్నారు. ఈ క్రమంలో కుప్పం రూరల్ సీఐ వారిపై కాల్పులు జరిపారని, అయినా దుండగులు పరారయ్యారని తెలిపారు. ప్రస్తుతం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. హరియాణా గ్యాంగ్‌ను త్వరలోనే పట్టుకుని, చట్టప్రకారం శిక్షిస్తామని డీఎస్పీ చెప్పారు.

# త్వరలో బనకచర్లకు టెండర్ల ఆహ్వానం



**అమరావతి-నవభూమి ::** త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.హైబ్రీడ్ యాన్యుటీ విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు.ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు.కృష్ణా - గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ - వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్థ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులిటెన్లు విడుదల చేయాల్సి ఉందన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ - నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్రాప్ ప్యాట్రన్ మార్చి.. తడి- ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

# సులభంగా ప్లాన్ల మంజూరు



**బొబ్బిలి-నవభూమి ::** సులభతరంగా, వేగవంతంగా ప్లాన్లను మంజూరు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేసినట్లు టౌన్ ప్లానింగ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టరు పెనుగంటి నాయుడు చెప్పారు. ఈ నేపథ్యంలోటౌన్ ప్లానింగ్ విభాగంలో వినూత్నమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. పట్టణ ప్రణాళికా విభాగంలో ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను విడుదల చేసిన నేపథ్యంలో అన్ని మునిసిపాలిటీల్లో అధికారులు, సిబ్బందికి, టౌన్‌ప్లాన్ సర్వే యర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురువారం స్థానిక మునిసిపల్‌కౌన్సిల్ సమావేశ హాలులోకమిషనరు లాలం రామలక్ష్మి ఆధ్వర్యంలో అవ గాహన, సమీక్షా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యే కమైన సర్వేయరు పోస్టుతో పాటు అనేకమంది సిబ్బంది నియమితులుకావ డంతోకార్యకలాపాల నిర్వహణ సులభతరమవుతుందని చెప్పారు. పట్టణాల అభివృద్ధి కోసం తయారు చేసే మాస్టర్‌ప్లాన్‌లు విజన్ ఆఫ్‌డాక్యుమెంట్లని, వీటి ద్వారా ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. సెల్ఫ్‌సర్టిఫికేషన్‌తో బిల్డింగ్ ప్లానులకు అనుమతులను కమిషనర్ల స్థాయిలో మంజూరు చేస్తున్నారన్నారు. అన్ని లేఅవుట్లకు తప్పనిసరిగా అనుమతి ఉండాలన్న లక్ష్యంతో 40 అడుగుల రోడ్ల నుంచి 30 అడుగు లకు నిబంధనలను సడలించారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీ లను పెద్దసంఖ్యలో ఏర్పాటు చేశారన్నారు. మునిసిపాలిటీలకు ఆదాయం పెంచడమే లక్ష్యమన్నారు. ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్‌ల గడువు పూర్తయ్యేలోగా ఈ దరఖాస్తులన్నిటినీ పరిష్కరించాలన్నారు. పట్టణ ప్రణాళికా కార్యదర్శులు రెగ్యులర్‌గా ఆయా వార్డుల్లో పర్యటించి భవనాల నిర్మాణాలను పర్యవేక్షించాలన్నారు. అనుమతులు లేకుండా జరిగే నిర్మాణాలపై నిఘా పెట్టాలన్నారు. తాజాగా విడుదలైన భవన నిర్మాణాలు, లేఅవుట్ల నిబం?ధనలపై ప్రజలకు పూర్తి స్థాయి అవగామన కల్పించడంతో లైసెన్స్‌డ్ ఇంజనీర్లు చొరవచూపాలని కోరారు. కార్యక్రమంలో డీటీసీపీఎం నాగలత పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సీడీఎంఏకు నివేదిక

**పార్వతీపురం-నవభూమి ::** ఫిర్యాదు లపై నివేదికను అమరావతిలోని సీడీఎంఏ పంపించిన తర్వాతవిచారణ అనంతరం చర్యలు చేపడతామని ముని సిపల్ రీజినల్ డైరెక్టర్ రవీంద్ర తెలిపారు. గురువారం పార్వతీపురంలోని మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో నిబంధనలు, చట్టాలపై మునిసిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లుపై వచ్చిన ఫిర్యాదులపై రవీంద్ర విచారణ చేపట్టారు. అనంతరం రవీంద్ర విలేకరులతో మాట్లాడు తూ గతనెల 16న మునిసిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలో వచ్చిన సమస్యల పరిష్కారంతోపాటు ఇటీవల సీడీఎంఏ సంపత్‌కుమార్‌కు మునిసిపల్ కమిషనర్‌పై పలువురు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు.మాజీ కౌన్సిలర్, నాయుడు వీధికి చెందిన గొర్లి వెంకటరమణ కౌన్సిల్ ఆమోదం లేకుండా ఆశీలు వసూలు జరుగుతోందని కమిషనర్‌పై ఫిర్యాదు ఇచ్చినట్లు చెప్పారు.పట్టణ సమస్యలతోపాటు కమిషనర్‌పై ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్ పాకల సన్యాసిరావు విచారణకు హాజరు కాలేదన్నారు.నైట్‌షెల్టర్ నిర్వహణకు గతఏడాది సెప్టెంబరులో కౌన్సిల్ ఆమోదం తెలిపినా కమిషనర్ అనుమతి ఇవ్వడం లేదని అరస్వా ఎన్‌జీవో నిర్వహకురాలు దయామణి ఫిర్యాదులపై విచారించామన్నారు.మునిసిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరీ, కమిషనర్‌తోపాటు అధికారుల వ్యవహార తీరుపై ఇచ్చిన ఫిర్యాదులను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

## బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి



**మర్రిపాడు (నవభూమి)** :ప్రజలందరూ కలిసిమెలిసి శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఇన్చార్జి తహసిల్దారు అనిల్ కుమార్ యాదవ్ ఎస్ఐ శ్రీనివాసరావు ముస్లిం పెద్దలకు సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7వ తేదీన బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలన్నారు. ముందస్తుగా ముస్లింలకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మత పెద్దలుఎస్ కె కాలేషా, అస్గర్ అలీ, సయ్యద్ రహంతుల్లా, ఎస్ కె రహమాతుల్లా, పి గౌష్ బాషా, ఎస్డి గౌష్ బాషా,, ఎస్ డి మహబూబదాదా ఎస్ కె మహబూబసా హెబ్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ రహిత వస్తువులు వాడి అనారోగ్యానికి గురి కావద్దు






**బాపట్ల-నవభూమి** :ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ రహిత వస్తువులు వాడి అనారోగ్యానికి గురికావద్దు బాపట్ల పట్టణం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి అన్నారు.మున్సిపల్ కమిషనర్ నేతృత్వం పట్టణంలో పలు షాపులు వద్ద నుంచి పెద్ద ఎత్తున పురపాలక సంఘ సిబ్బంది ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ఇప్పటికే ప్రజలకు తెలియజేశామన్నారు.వ్యాపార వర్తకులకు ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నివారించడానికి సహకరించాలని కోరారు.ప్రతిరోజు ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల నివారణపై ప్రజలకు షాపుల వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.అయినప్పటికీ కొందరు వ్యక్తులు దొంగ చాటుగా ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు తీసుకొచ్చి అమ్ముతున్నారనిపక్కా సమాచారంతో పెద్ద ఎత్తున ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నామని కమిషనర్ అన్నారు.ఈ ప్లాస్టిక్ రైడ్‌లో శానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ,శ్రీనివాసరావు,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్యాగనిరతికి నిదర్శనం బక్రీద్

### టిడిపి జిల్లా అధ్యక్షులు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు



**బాపట్ల - నవభూమి** : త్యాగనిరతికి మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బావూడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తెలిపారు. త్యాగం, సహనం రెండూ బక్రీద్ పండగ ఇచ్చే సందేశాలన్నారు. బక్రీద్ పండుగ ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు రాజశేఖర్ బాబు చెప్పారు.

## అట్టహాసంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు జరుపుకొన్న పార్టీ శ్రేణులు అభిమానులు



**అనంత పురం. జూన్ 06 నవభూమి** : రాప్తాడు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. నియోజవర్గంలోని చెన్నె కొత్త పల్లి, రామగిరి, కనగానపల్లి, రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లో వైసిపి నేత తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి మండలంలోని కేకులు కట్ చేసి ప్రజలకు అందజేశారు. తమ అభిమాన నాయకుడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ప్రజలు కోరుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మరో మారు ఎమ్మెల్యే గా గెలవాలని ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

